www.siridaily.com
RNI TG TEL/ 26/A0381

# సిరి

People's Voice
వార్తపత్రిక

సోమవారం
23-03-2026
సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 92

MEDAK, SANGAREDDY, SIDDIPET
పేజీలు : 10

## అయోమయంలో పేద ప్రజలు

### చిన్నాభిన్నంగా మారుతున్న మధ్యతరగతి బతుకులు

- అవసరానికి డబ్బులు సర్దుబాటు కాని పరిస్థితి
- ఇబ్బంది పడుతున్న పేద, మధ్యతరగతి వర్గాలు
- ఎవరిని కదిలించిన డబ్బు సమస్యనే
- పల్లె, పట్నం అంతట ఇదే తీరు

5






# పంట మార్పిడితోనే రైతుల ఆర్థికాభివృద్ధి



- ఆయిల్ ఫాం సాగుతో ఎన్నో లాభాలు
- కొడంగల్‌లో రెండో పరిశ్రమ స్థాపిస్తాం
- సిద్దిపేటలో రాజకీయ మార్పు రావాలి
- కాంగ్రెస్ ఎమ్మెల్యేను గెలిపిస్తే మంత్రిని చేస్తా
- ప్రైవేట్ చదువులకు తలొగ్గొద్దు..
- ప్రభుత్వ బడులను కార్పోరేట్ సంస్థలుగా మారుస్తాం
- మిల్లెట్స్ ఆర్గానిక్స్ సాగుపై దృష్టి సారించాలి..
- అంకాపూర్ గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోవాలి
- నర్మెట్ట ఆయిల్ ఫామ్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి
- హాజరైన మంత్రులు
- గైర్హాజరైన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

వివరాలు 3లో

రైతులు మూసపద్ధతిలో కాకుండా ఆర్థికంగా బలోపేతం చేయడానికి పంట మార్పిడి తప్పని సరని, అందులో భాగంగానే సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలో ఆయిల్ ఫాం పరిశ్రమను ప్రారంభించామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా రైతు భరోసా కింద రూ.3,400 కోట్లు విడుదల చేశారు. నర్మెట్టలో ఆయిల్ ఫాం పరిశ్రమను ప్రారంభించిన అనంతరం సీఎం మాట్లాడుతూ ప్రజా పాలన ప్రణాళికలో భాగంగా రైతులకు 45 రోజుల్లో రైతు భరోసా నిధులు దశల వారీగా ఖాతాలో జమ అవుతాయని వెల్లడించారు. 70 లక్షల మంది రైతులకు ఈ నిధులు చేరుతాయని మొత్తం నిధులన్నీ 20 రోజులకు ఒక దశగా మొత్తం 45 రోజుల్లో రైతు భరోసా నిధులు ఖాతాలో జమ అవుతాయని వెల్లడించారు. 1 ఆయిల్ ఫాం సాగు ఇప్పటికి మూడు లక్షల ఎకరాల్లో సాగు చేస్తున్నారని ఇంకా పది లక్షల ఎకరాలలో సాగుచేసిన కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు.

(ప్రత్యేక ప్రతినిధి / సిద్దిపేట, (సిరిన్యూస్)







## అనుమతి లేని.. నిర్మాణాల జోరు

- కొల్లూరు సర్వే 125లో గుట్టుచప్పుడు కాకుండా పనులు
- మౌనంగా ఉన్న మునిసిపల్ అధికారులు

2



## మేళ్ల చెరువు శుద్ధి కార్యక్రమం

- పర్యావరణ పరిరక్షణకు కీలక అడుగు
- ప్రతి ఒక్కరి బాధ్యతతోనే చెరువులు రక్షించబడతాయి
- డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి
- ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపులో అధికారులు, ప్రజల సమిష్టి కృషి

2





# మేళ్ల చెరువు శుద్ధి కార్యక్రమం

- పర్యావరణ పరిరక్షణకు కీలక అడుగు
- ప్రతి ఒక్కరి బాధ్యతతోనే చెరువులు రక్షించబడతాయి
- డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి
- ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపులో అధికారులు, ప్రజల సమిష్టి కృషి

**రామచంద్రపురం, మార్చి 22, ( సిరి న్యూస్ ) :** పటాన్‌చెరు సర్కిల్-46 పరిధిలోని తెల్లాపూర్‌లో ఉన్న మేళ్ల చెరువు శుద్ధి కార్యక్రమం ఉత్సాహభరితంగా కొనసాగుతోంది. డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి ఆధ్వర్యంలో తేనా అసోసియేషన్ అధ్యక్షుడు రమణ మరియు వారి బృందం సమన్వయంతో ఈ కార్యక్రమం నిర్వహించబడుతోంది. చెరువులో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, ఇతర చెత్తను జేసీబీల సహాయంతో టిప్పర్ల ద్వారా తొలగిస్తూ శుద్ధి పనులు వేగంగా చేపడుతున్నారు. ఈ చర్యలతో చెరువు పునరుద్ధరణకు కీలక ముందడుగు పడింది. చెరువు పరిసరాలు క్రమంగా పరిశుభ్రంగా మారుతుండటంతో



స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి మాట్లాడుతూ, "చెరువులు మన సహజ సంపద. వాటి సంరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం అభినందనీయం. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా మాత్రమే పర్యావరణాన్ని కాపాడగలం. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాల్సిన బాధ్యత మన అందరిదీ" అని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహాయం అందించినందుకు తేనా అసోసియేషన్ కమిటీ సభ్యులు జ్యోతి రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో భుజంగ రెడ్డి, వడ్డే నరసింహులు, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, పారిశుద్ధ్య కార్మికులు కూడా చురుకుగా సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. స్థానికులు ఈ శుద్ధి కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ, ఇలాంటి పర్యావరణ పరిరక్షణ చర్యలు నిరంతరం కొనసాగించాలని కోరుతున్నారు.

# అనుమతి లేని నిర్మాణాల జోరు

- కొల్లూరు సర్వే 125లో గుట్టుచప్పుడు కాకుండా పనులు
- మౌనంగా ఉన్న మునిసిపల్ అధికారులు

**రామచంద్రపురం, మార్చి 22 ( సిరి న్యూస్ ):** సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో అక్రమ నిర్మాణాలు రోజురోజుకూ పెరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. శేరిలింగంపల్లి జోన్, తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని కొల్లూరు గ్రామంలోని సర్వే నెంబర్ 125లో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి.

దాదాపు వెయ్యి గజాల విస్తీర్ణంలో రేకుల షెడ్ నిర్మాణం జరుగుతున్నప్పటికీ, దీనిపై అధికారులు ఇప్పటివరకు స్పందించకపోవడం గమనార్హం. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో నిర్మాణ పనులు గుట్టుచప్పుడు కాకుండా వేగంగా సాగుతున్నాయి.

అవసరమైన అనుమతులు తీసుకోకుండా నిర్మాణాలు చేపట్టడం వల్ల ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం కోల్పోతున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో



అధికారుల మౌనం పలు అనుమానాలకు తావిస్తోంది. మామూళ్ల వ్యవహారమే కారణమా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలను అడ్డుకుని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# పంట మార్పిడితోనే రైతుల ఆర్థికాభివృద్ధి

- ఆయిల్ ఫాం సాగుతో ఎన్నో లాభాలు
- కొడంగల్‌లో రెండో పరిశ్రమ స్థాపిస్తాం
- సిద్దిపేటలో రాజకీయ మార్పు రావాలి
- కాంగ్రెస్ ఎమ్మెల్యేను గెలిపిస్తే మంత్రిని చేస్తా
- ప్రైవేట్ చదువులకు తలొగ్గొద్దు..
- ప్రభుత్వ బడులను కార్పోరేట్ సంస్థలుగా మారుస్తాం
- మిల్లెట్స్ ఆర్గానిక్స్ సాగుపై దృష్టి సారించాలి..
- అంకాపూర్ గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోవాలి
- నర్మెట్ట ఆయిల్ ఫామ్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి
- హాజరైన మంత్రులు
- గైర్హాజరైన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు



**(ప్రత్యేక ప్రతినిధి/ సిద్దిపేట, మార్చి 22 (సిరి న్యూస్):** రైతులు మూసపద్దతిలో కాకుండా ఆర్థికంగా బలోపేతం చేయడానికి పంట మార్పిడి తప్పనిసరని, అందులో భాగంగానే సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలో ఆయిల్ ఫాం పరిశ్రమను ప్రారంభించామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా రైతు భరోసా కింద రూ.3,400 కోట్లు విడుదల చేశారు. నర్మెట్టలో ఆయిల్ ఫాం పరిశ్రమను ప్రారంభించిన అనంతరం సీఎం మాట్లాడుతూ ప్రజా పాలన ప్రణాళికలో భాగంగా రైతులకు 45 రోజుల్లో రైతు భరోసా నిధులు దశల వారీగా ఖాతాలో జమ అవుతాయని వెల్లడించారు. 70 లక్షల మంది రైతులకు ఈ నిధులు చేరుతాయని మొత్తం నిధులన్నీ 20 రోజులకు ఒక దశగా మొత్తం 45 రోజుల్లో రైతు భరోసా నిధులు ఖాతాలో జమ అవుతాయని వెల్లడించారు. 114 నెలలు కేసీఆర్ పరిపాలించి నెలకు రూ.2.53 కోట్లు ఖర్చు చేస్తే ప్రస్తుతం రైతుల కోసం ప్రతినెలా 5500 కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. కరెంటు, బోనస్, భరోసా, బీమా, అకాల వర్షాలు ఇలా అనేక విధాలుగా రైతులకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని చెప్పారు. ఎప్పుడు ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు కామారెడ్డి జిల్లాలో అత్యధికంగా రైతులు నష్టపోతున్నారని గుర్తుచేస్తూ ఎకరానికి రూ.10000 నష్టపరిహారం చొప్పున ఇప్పటివరకు 133 వేల కోట్లు ఇచ్చామన్నారు. రైతును రాజును చేయాలని రైతుల కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే రైతుబిడ్డగా తన లక్ష్యమని వెల్లడించారు. రైతులు కమర్షియల్ పంటల సాగు వైపు మొగ్గు చూపాలని కోరారు. ఆయిల్ ఫాం సాగు ఇప్పటికి మూడు లక్షల ఎకరాల్లో సాగు చేస్తున్నారని ఇంకా పది లక్షల ఎకరాలలో సాగుచేసిన కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు.

### సిద్దిపేట జిల్లాపై వివక్ష లేదు..

రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాలు తమకు సమానమేనని సిద్దిపేటపై ఎలాంటి వివక్షత లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎద్దు ఏడ్చిన ఎవసం... రైతు ఏడ్చిన రాజ్యం నిలువదని తాను నమ్ముతానని తెలిపారు. తాను కూడా రైతు కుటుంబం నుంచి వచ్చిన బిడ్డనని, ఏ చెట్టుకు ఏ పురుగు సోకితే ఏ మందు చల్లాలో తనకు బాగా తెలుసున్నారు. అందుకే రాష్ట్ర ప్రజలు తమకు అధికారం ఇచ్చారన్నారు.. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు లతో తనకు రాజకీయ విభేదాలు ఉండొచ్చు కానీ ఆ నియోజకవర్గాలలోని ప్రజలపై విభేదాలు లేవన్నారు. అక్కడ కూడా పేద ప్రజలు ఉన్నారని వారందరికీ సంక్షేమ పథకాలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అందుకే నేడు సిద్దిపేట నియోజకవర్గంలో ఆయిల్ ఫామ్ పరిశ్రమ మొదటి దశలో నిర్మించి తన సొంత నియోజకవర్గం కొడంగల్ లో రెండవ దశలో నిర్మించబోతున్నామన్నారు. రాజకీయాలు ఎన్నికలప్పుడే చేస్తామని, అభివృద్ధి పనులలో ఎలాంటి రాజకీయం ఉండదన్నారు. మెదక్ పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావు బీజేపీ పార్టీకి చెందిన వారైనా ఎంపీగా గెలిచారు కాబట్టి తనతో కలిసి పని చేస్తామని తెలిపారు. 1984 నుంచి సిద్దిపేటలో ఒకే కుటుంబం రాజకీయంగా పరిపాలిస్తుందన్నారు. ఆయిల్ ఫామ్ లాభదాయకమైన పంట సాగని రైతులు పంట మార్పిడి చేయాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో క్వింటాలు పసుపు అమ్మితే తులం బంగారం కొనుగోలు చేసే అవకాశం ఉండేదని, ఇప్పుడు బంగారం ధర పెరిగినా పసుపు ధర దానికి అనుకూలంగా పెరగలేదన్నారు.

### సిద్దిపేటలో గెలిపిస్తే మంత్రిని చేస్తా..

రానున్న 2029లో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, అప్పుడు సిద్దిపేటలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఆయనను మంత్రిని చేస్తానంటూ సీఎం హామీనిచ్చారు. ఆ బాధ్యత ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, ఉమ్మడి జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహలకు అప్పగిస్తున్నానని తెలిపారు. సిద్దిపేటలో ఎమ్మెల్యేగా ఒకసారి ఇతరులకు అవకాశం ఇవ్వాలంటూ ప్రజలను కోరారు. మల్లన్న సాగర్ సమస్యలు ఉన్నాయని చితి పేర్చుకొని ప్రాణాలర్పించిన ఘనత 14 గ్రామాల ప్రజలకు దక్కిందన్నారు. వారి సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నామని వెల్లడించారు. సిద్దిపేట, గజ్వేల్ నియోజకవర్గాలకు 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు ఇచ్చామని తెలిపారు. సిద్దిపేట జిల్లా ఎమ్మెల్యేలు పరిశ్రమ ప్రారంభోత్సవానికి వస్తే స్వాగతించే వాళ్ళమని, రాజకీయం చేసే వాళ్ళం కాదంటూ వెల్లడించారు. కొడంగల్ నియోజకవర్గ ప్రజలు అమాయకులని ఏది అడగాలో కూడా తెలియదని, రొట్టెలు, జొన్న గట్కలు తిని బ్రతికే వాళ్ళమని, ఇప్పుడిప్పుడే చికెన్ తో తింటున్నామని అందుకే ఆ నియోజకవర్గానికి ఒక బుక్క ఎక్కువ వడ్డించాల్సి వస్తుందని చెప్పారు.

### మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం..

ఎన్ని అడ్డంకులు సృష్టించినా కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే ఆత్మగౌరవంగా బతుకుతారని చెప్పారు. రాష్ట్రంలో ప్రతి మహిళా ఉచిత ప్రయాణం చేసే విధంగా కృషి చేశామని, అందుకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రతినెల బస్సు చార్జీల నిధులు చెల్లిస్తున్నారని తెలిపారు. టాలెంటు ఉంటే ప్రపంచం వారి ముందు తలవంచుతుందని అందుకే ఏటిసి సెంటర్లు ఏర్పాటు చేసి అందులో అడ్మిషన్ పొంది చదువుకుంటున్న విద్యార్థులకు ప్రతి నెల రూ.2 వేలు ఇస్తున్నామని వెల్లడించారు. ఇజ్రాయిల్ లో యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో యూరియా, గ్యాస్ సమస్య ఉత్పన్నమయ్యే అవకాశం ఉందని అందుకే రైతులకు నానో యూరియా వినియోగంపై అవగాహన కల్పించాలన్నారు. రాష్ట్రంలోని ఎనిమిది మంది బిజెపి ఎంపీలతో కలిసి వెళ్లి అవసరమైన యూరియా, గ్యాస్ సరఫరా చేసే విధంగా ప్రధాన మంత్రి మోడీని కోరాలని మంత్రులను ఆదేశించారు. మహిళలు బస్సుల ఓనర్లుగా మార్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. హైదరాబాదులో మూడున్నర ఎకరాలు మహిళలకు కేటాయించి ఇందిరా మహిళా శక్తి ద్వారా రూపొందించే ప్రతి వస్తువును ఇతర దేశాలకు ఎగుమతి చేసే విధంగా అవసరమైన ఏర్పాట్లు చేశామన్నారు. రాష్ట్రంలో 18 వేల ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని అత్యంత నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని తల్లిదండ్రులు ప్రైవేటు చదువు మోజులో పడి మోసపోవద్దని చెప్పారు రానున్న రోజుల్లో ఎల్కేజీ నుంచి పీజీ వరకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నామన్నారు పాలు రాగిజావ వంటివి ఇస్తూ పేద ప్రజలకు ఉత్తమమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

### ఆయిల్ ఫాం సాగు వైపు దృష్టి పెట్టాలి : మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

వరి సాగుకు ప్రత్యామ్నాయంగా రైతులు ఆయిల్ పామ్ వైపు మళ్లాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం వరి కొనుగోలుపై ఆంక్షలు విధిస్తున్న తరుణంలో, స్థిరమైన ఆదాయం ఇచ్చే ఆయిల్ పామ్ సాగు ఉత్తమమని పేర్కొన్నారు.నర్మెట్ట ఫ్యాక్టరీలో మలేషియా సాంకేతికతను ఉపయోగిస్తున్నామని, ఇది గంటకు 30 నుంచి 120 టన్నుల గెలలను క్రషింగ్ చేసే సామర్థ్యం కలిగి ఉందని తెలిపారు.ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా మరో 5 ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలను ప్రారంభించేందుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు.ప్రస్తుతం టన్నుకు ఉన్న ధరను రూ. 21,546 నుండి రూ.25,000కు పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.

### సీఎం రేవంత్ రెడి దూరదృష్టికి నిదర్శనం : టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టికి ఆయిల్ ఫాం పరిశ్రమ ఏర్పాటు అని టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్‌గౌడ్ తెలిపారు. రైతుల సంక్షేమం పట్ల ఎనలేని కృషి చేస్తున్నట్లు తెలిపారు. కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, రైతులకు లబ్ధి చేకూర్చేలా ఆయిల్ పామ్ ఫ్యాక్టరీతో పాటు రిఫైనరీకి కూడా శంకుస్థాపన జరిగిందన్నారు. రైతులను అన్ని విధాలా ఆదుకుంటేనే దేశంలో తెలంగాణ అగ్రగామి రాష్ట్రంగా అవతరిస్తుందని రేవంత్ రెడ్డి నమ్ముతున్నారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని, మాట ఇస్తే వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

### రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్

తమ ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ ల మంత్రి పొన్నం ప్రభాకర్ కొనియాడారు. ఈ ప్రాజెక్టుల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరగడమే కాకుండా, రైతుల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లే ఇలాంటి కార్యక్రమాలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని, ఈ విజయానికి కృషి చేసిన అధికారులు, సిబ్బందికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.

### భూ భారతితో పారదర్శకమైన పాలన: రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

గత బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పోర్టల్ ను తీసుకువచ్చి రైతుల పాలిట నల్ల కాగితంలా మార్చిందని, ఆ ఇబ్బందులను తొలగించి భూ భారతి ద్వారా పారదర్శకమైన భూపాలన అందిస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. సాధాబైనామా సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు.

### పేదల ఆరోగ్యమే లక్ష్యం : వైద్యారోగ్య శాఖా మంత్రి దామోదర రాజనర్సింహ

రాష్ట్రంలో సామాజిక న్యాయం చేకూర్చడంతో పాటు, మహిళలకు ప్రాధాన్యతనిస్తూ పేదవాడికి నాణ్యమైన ఆరోగ్యాన్ని అందించడమే రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతుందని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. గత కొంతకాలంగా నిలిచిపోయిన నియామక ప్రక్రియను వేగవంతం చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆరోగ్య శాఖలో సుమారు 10,000 ఉద్యోగాలను భర్తీ చేసిందని ఆయన పేర్కొన్నారు. నిరుద్యోగుల ఆశలను నెరవేర్చడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు.

### సీఎం రైతు పక్షపాతి : జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి

రేవంత్ రెడ్డి రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని జిల్లా ఇంచార్జ్ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి కొనియాడారు. అప్పుల ఊబిలో ఉన్న అన్నదాతలను ఆదుకునేందుకు ప్రభుత్వం ఇప్పటికే రూ.21,000 కోట్లతో రుణమాఫీ చేసిందని ఆయన గుర్తుచేశారు. రైతు భరోసా వంటి పథకాల ద్వారా వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తున్న రేవంత్ రెడ్డి, నిజమైన రైతు పక్షపాతి అన్నారు. విద్యారంగంపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, ఇందులో భాగంగానే సిద్దిపేట జిల్లాకు రెండు ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ స్కూళ్లను సీఎం మంజూరు చేశారని చెప్పారు.

### గజ్వేల్ రింగ్ రోడు పూర్తి చేయాలి : మెదక్ ఎంపీ రఘునందన్ రావు

గజ్వేల్ రీజినల్ రింగ్ రోడ్డు పూర్తయ్యే లోపు గజ్వేల్, దుబ్బాక, నర్సాపూర్ ప్రాంతాల్లో పారిశ్రామికాభివృద్ధికి పెద్దపీట వేయాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు కోరారు. వ్యవసాయ భూములకు నష్టం కలగకుండా రైతులకు మేలు చేసేలా వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను ఈ ప్రాంతానికి తీసుకురావాలన్నారు. దుబ్బాకలో అభివృధి పనులకు సంబంధించి పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన అందజేశారు.















# సిద్దిపేటలో సీఎం టూర్ సక్సెస్

## నర్మెట్టలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి































- అవసరానికి డబ్బులు సర్దుబాటు కాని పరిస్థితి
- ఇబ్బంది పడుతున్న పేద, మధ్యతరగతి వర్గాలు
- ఎవరిని కదిలించిన డబ్బు సమస్యనే
- పల్లె, పట్నం అంతట ఇదే తీరు

# అయోమయంలో పేద ప్రజలు

## చిన్న భిన్నంగా మారుతున్న మధ్యతరగతి బతుకులు

**వెల్దుర్తి, మార్చి 22 (సిరి న్యూస్):** జీవన అవసరాలకు గతంలో డబ్బులు అవసరం ఉందంటే ఎవరో ఒకరు సర్దుబాటు చేసేవారు. స్నేహితులు, బంధువులు చే బదులు ఇచ్చేవారు. లేదంటే అప్పైనా పుట్టేది. వాటితో అవసరాలు వెళ్లదీసుకుని, డబ్బులు సర్దుబాటు అయ్యాక తిరిగి చెల్లించేవారు. వడ్డీ వ్యాపారులు, ఫైనాన్స్ నిర్వాహకులు కూడా నమ్మకం ఉన్న వారికి అప్పులు ఇచ్చేవారు. ఇప్పుడు పరిస్థితులు తలకిందులు అయ్యాయి. అవసరానికి డబ్బులు సర్దుబాటు కావడం లేదని, కనీసం అప్పు కూడా పుట్టడం లేదని చాలామంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని సందర్భాల్లో ఆపదలో కూడా డబ్బులు సర్దుబాటు కాక పేద, మధ్యతరగతి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. వ్యవసాయంలో పెట్టుబడులు పెరగడం, దిగుబడులు తగ్గడంతో కష్టానికి ఫలితం దక్కడం లేదు. ఏడాదికేడాది అప్పులు పెరగడమే తప్ప మిగులుబాటు లేకుండా పోతుంది. కుల వృత్తులు, స్వయం ఉపాధి, చేసుకునే వారు కూడా అద్దెలు, విద్యుత్ బిల్లులు, నిర్వహణ వ్యయం పెరిగిపోయి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు చిన్న వ్యాపారాలు చేసుకునే వారు కూడా మడిగేలు, అద్దెలు భారంగా మారడం, వ్యాపారంలో పోటీ పెరగడంతో వారి ఆర్థిక పరిస్థితి కూడా దెబ్బతింది. రోజువారి పనులు చేసుకునే వారి సంపాదన బట్టకు, పొట్టకు అన్నట్లుగా తయారైంది. పిల్లల ఉన్నత చదువులు, పెళ్లిళ్లు, ప్లాటు కొనుగోలు, ఇంటి నిర్మాణం... ఇలా దేనికైనా అప్పులు చేయాల్సిన పరిస్థితి. అయితే ఏ అవసరం ఉన్న ఎవరో ఒకరు డబ్బులు సర్దుబాటు చేస్తారన్న నమ్మకం లేకుండా పోయింది. దీంతో చాలామంది మనోవేదనకు గురవుతున్నారు.

### కాంట్రాక్టర్ల కు కష్టకాలం

ప్రభుత్వ అభివృద్ధి పనుల కాంట్రాక్టులు చేసి నాలుగు డబ్బులు వెనకేసుకోవాలని కొందరు కిందిస్థాయి నాయకులు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు అప్పులు చేసి పనులు పూర్తి చేశారు. ఏళ్లు గడుస్తున్నా బిల్లులు రాకపోవడంతో లబోదిబోమంటున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో సర్పంచులు చాలామంది రూపాయలు 10 లక్షల నుంచి రూపాయలు 50 లక్షల దాకా పనుల మీద పెట్టుబడులు పెట్టారు. వారంతా రెండు, మూడేళ్లుగా బిల్లులు రాకపోవడంతో అవస్థలు పడుతున్నారు. ఓ మారుమూల గ్రామ సర్పంచ్ చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో భూమిని అమ్ముకొని అప్పుల్లు కట్టాడు. లాబాల మాట అటు ఉంచితే అప్పుల కింద ఉన్న భూమి పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. చిన్న చిన్న కాంట్రాక్టర్లతో పాటు బడా కాంట్రాక్టర్లు కూడా బిల్లును రాక ఇబ్బంది పడుతున్నారు.

### రియల్ కుదేలై...

చాలామంది భూముల మీద పెట్టుబడులు పెట్టారు. భూముల క్రమవిక్రయాలతో సులువుగా డబ్బులు సంపాదించవచ్చని భావంతో డబ్బున్న వారితోపాటు మధ్య తరగతి ప్రజలు కూడా అప్పులు చేసి మరి భూములు కొన్నారు. అయితే కొంతకాలంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం కుదేలై భూములు, ప్లాట్ల క్రమ విక్రయాలు సాగడం లేదు. సంవత్సరాల తరబడిగా వ్యాపారంలో వృద్ధి లేకపోగా, ధరలు పడిపోయాయి. అయినా సరే అమ్ముదామంటే కొనేవారు లేకపోవడంతో అప్పులు చేసి పెట్టుబడులు పెట్టిన వారంతా ఇంకా మునిగిపోతున్నారు. మండల కేంద్రంలో ఇల్లు నిర్మించి అమ్మేవారు ప్లాట్లతో పాటు ఇల్లు నిర్మాణానికి డబ్బులు వెచ్చించారు. ఇప్పుడు ఇల్లు అమ్ముడు పోక అవన్నీ ఇరుక్కుపోయాయి. దీంతో అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టిన వారంతా దివాలా అంచుల ఉన్నారు. ప్లాటు ధర, ఇంటి నిర్మాణానికి అయిన వ్యయం ఇచ్చిన సరే అమ్ముదాం అంటే కొనే వాళ్ళు లేరని బిల్డర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో వడ్డీలకు వడ్డీలు పెరిగి అవస్థలు పడుతున్నామంటున్నారు.



### ఫైనాన్స్ దందా ఆగం

అప్పులు తీసుకున్న వారు చాలామంది డబ్బులు సర్దుబాటు కాక చేతులెత్తేయడంతో కొందరు ఫైనాన్స్ వ్యాపారం దెబ్బ తిన్నారు. దీనికి తోడు అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నారంటూ పోలీసులు ఫైనాన్స్ నిర్వాహకులు, వడ్డీ వ్యాపారుల ఇళ్లపై దాడులు నిర్వహిస్తున్నారు. దీంతో చాలామంది వడ్డీ ఫైనాన్స్ పేపర్ దందాను వదిలేశారు. కొందరు ఫైనాన్స్, వడ్డీ వ్యాపారులు కూడా డబ్బులు రికవరీ కాకపోవడంతో ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకున్నట్లు తెలుస్తుంది. వరుస దెబ్బలతో ఫైనాన్స్ రంగం కుదేలైంది. దీనితో  సామాన్యుడికి అప్పు పుట్టని పరిస్థితి ఏర్పడింది.

### బంగారమే ఆధారం

బయట అప్పు పుట్టని పరిస్థితుల్లో బంగారమే ఆధారం అవుతుంది. చాలామంది బ్యాంకుల్లో బంగారం, ఆభరణాలు తాకట్టు పెట్టి అప్పు తీసుకుంటున్నారు. బంగారం అమ్మితే తిరిగి కొనలేమని కుదువ పెడుతున్నారు. ప్రతి బ్యాంకులో నిత్యం పది నుంచి 20 మంది గోల్డ్ లోన్ తీసుకుంటున్నట్లు తెలుస్తుంది. మారుమూల గ్రామాల నుంచి పట్టణాలు, నగరాల దాకా బ్యాంకుల్లో గోల్డ్ లోన్లు విపరీతంగా తీసుకుంటున్నారు. ఏ అవసరం ఉన్న సరే ఉన్న బంగారాన్ని బ్యాంకుల్లో పెట్టి అప్పు పొందుతున్నారు.  ఇది ఇంకా కొన్ని రోజులు ఉంటే మధ్యతరగతి,పేదవాడి పరిస్థితి అయోమయంలో పడుతుందని మేధావి వర్గం వ్యక్తం చేస్తున్నారు.





# సమస్యలకు నిలయం పిల్లికోట్టల్ డబుల్ బెడ్రూమ్స్

- మౌళిక సౌకర్యాలకు నోచుకోని డబుల్ బెడ్రూమ్స్ కాలనీ
- ఖాళీగా ఉన్న ఇండ్లు పేదలకు కేటాయించకుంటే ఆక్రమించుకుంటాం
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యం అడివయ్య
- సమస్యల పరిష్కారం కోసం మార్చి 24 న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా
- డబుల్ బెడ్ రూమ్స్ కాలనీలో పర్యటించిన సిపిఎం బృందం

**మెదక్ ప్రతినిధి, మార్చి22(సిరి న్యూస్)** మెదక్ పట్టణంలోని 12వ వార్డు పిల్లికోట్టల్లోని డబుల్ బెడ్రూమ్స్ కాలనీ సమస్యలకు నిలయంగా మారిందని సమస్యల పరిష్కారం కోసం మార్చి 24 న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నామని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యం అడివయ్య తెలిపారు.మార్చి 1 నుండి 24 వరకు స్థానిక సమస్యలపై జరుగుతున్న క్యాంపెయిన్ లో భాగంగా సిపిఎం మెదక్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం సిపిఎం బృందం పిల్లికోటాల్ లోని డబుల్ బెడ్ రూమ్స్ కాలనీలో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు ఈ సందర్భంగా అడివయ్య మాట్లాడుతూ జిల్లా కేంద్ర పట్టణమైన మెదక్ మునిపాలిటీ సమస్యలకు నిలయంగా మారిందన్నారు. పిల్లికోట్టల్లోని డబుల్ బెడ్ రూమ్స్ కాలనీలో 1060 మంది పేదలు నివాసముంటున్నారని తెలిపారు.4 ఏండ్ల క్రితం ఇండ్లు కేటాయించినప్పటికి మౌళిక సౌకర్యాలు కల్పించడానికి అధికారులు ఎందుకు ఆలోచించడం లేదని అన్నారు. సమస్యల నడుమప్రజలు నివాసం ఉండాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నారు. డ్రైనేజీ వ్యవస్థ లేదన్నారు. సీసీ రోడ్స్ సౌకర్యం లేనందుకు వర్ష కాలంలో తీవ్ర ఇబ్బంది పెడుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు.ఇండ్ల మధ్యల ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కలు పెరిగిపోయినయని, రాత్రి సమయాల్లో భీడపురుగులు ఇండ్లలోకి వస్తున్నాయని తెలిపారు.మంచి నీటి కొరత తీవ్రంగా ఉందని అన్నారు.20 నిముషాలు మాత్రమే మంచినీళ్లు సరఫరా చేస్తున్నారని అన్నారు. మంచినీటి సౌకర్యం కోసం వేసిన బోర్ చెడిపోయి సంవత్సరం అవుతున్న రిపేర్ చేయించలేదని అన్నారు.56వ బ్లాక్ లో మంచినీటి సరఫరా లేదని అన్నారు.ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్రూమ్స్ నాసిరకంగా ఉన్నాయని, పెచ్చులు ఉడిపోతున్నాయని తెలిపారు. అనేక ఇండ్లు వర్షానికి స్లాబ్స్ నుండి నీళ్లు కారుతున్నాయని తెలిపారు.4 ట్రాన్స్ఫార్మర్స్ ఉన్నాయని వాటి చుట్టూ కంచెలు నిర్మించకపోవడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అన్నారు.డబుల్ బెడ్ రూమ్స్ కాలనిలోని సమస్యలపై అధికారులకు పిర్యాదు చేసిన ఎందుకకు పట్టించుకోవడం లేదని అన్నారు.డబుల్ బెడ్ రూమ్స్ కాలనీలో పార్క్స్ అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు.కాలనీలో ప్రత్యేకంగా సామూహిక కమ్యూనిటీ హాల్ నిర్మించాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్ రూమ్స్ మంజూరు అయినా వారికీ ఇప్పటి వరకు ఎందుకు ఇండ్లు కేటాయించలేదని అన్నారు. డబుల్ బెడ్ రూమ్స్ కాలనీ అభివృద్ధి కోసం మునిపాలిటీ నిధుల నుండి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు.సమస్యల పరిష్కారం కోసం మార్చి 24 న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు సిపిఎం జిల్లా కార్యదర్శి కె నర్సమ్మ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్స్ కాలనీ అభివృద్ధి పట్ల మున్సిపల్ అధికారులకు చిత్తశుద్ధి లేదన్నారు. రోడ్స్ కనీసం క్లిన్ చేయడం లేదని, రోడ్లపై చెత్త పేరుకుపోతున్న మున్సిపల్ అధికారులు ఎందుకు స్పందించడం లేదని అన్నారు.వాటర్ ట్యాంక్ వద్ద పిచ్చిమొక్కలు పేరిగిపోయినయని వాటిని ఎందుకు తొలగించడం లేదని అన్నారు. కాలానిలో అనేక మంది అసంఘటితకార్మికులు నివాసం ఉంటున్నారని అన్నారు. అనేక బ్లాక్స్ నిర్మాణం దశలోనే ఉన్నాయని వాటి నిర్మాణం పూర్తి చేసి పేదలకు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మెదక్ పట్టణ కమిటీ కన్వీనర్ జె. సంతోష్ కుమార్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అజయ్ కుమార్, సిపిఎం నాయకులు షౌకత్, వెంకట్, యాదగిరి డబుల్ బెడ్ రూమ్స్ కాలనీ వాసులు మహమ్మద్,ఆఫ్జల్,మహబూబ్ ఖాన్, మంగ్లీ,హైదర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలం

- నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి కృషితో
- కొల్చారం మండలం బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్ గుప్తా

**కొల్చారం, మార్చి 22, (సిరి న్యూస్)** నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి కృషితో మాంజీర పరివాహక ప్రాంతంతో పాటు ఘనాపూర్ ఆయకట్టు కింద సాగు చేస్తున్న మొత్తం లక్ష ఎకరాల పంటకు నీటిని విడుదల జరుగుతుందని అందుకు రైతాంగం తరపున బి ఆర్ ఎస్ పార్టీ తరపున నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు కొల్చారం మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్ గుప్తా సి డి సి మాజీ చైర్మన్ నరేందర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి డి సి ఎం ఎస్ అరిగే రమేష్ కుమార్, బి ఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ముత్యం గారి సంతోష్ కుమార్ ఎమ్మార్పీఎస్ నాయకులు పురె ప్రభాకర్ మాదిగ తెలిపారు. మండల కేంద్రమైన కొల్చారం లో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముందస్తు ప్రణాళికలు లేకుండా రైతులు సాగు చేశాక సింగూర్ ప్రాజెక్టు మరమ్మత్తుల దృశ్య నీటిని కిందికి వదిలిపెట్టి పనులు చేస్తామని ప్రకటించి రైతులను అయోమయానికి గురి చేశారన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల 420 హామీలతో ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకున్నారన్నారు. రైతులను నానా గోస పడేవిధంగా చేస్తున్నారన్నారు. రైతు బంద్ అంటే కెసిఆర్ కెసిఆర్ అంటే రైతుబంధు అని రైతులకు పెట్టుబడి సహాయము రైతు బీమా వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా చేసిన కెసిఆర్ కు ఎవరు సాటిదారన్నారు. కామారెడ్డిలో బిసి డిక్లరేషన్ పేరిట బీసీలతో పాటు ఎస్సీ మైనార్టీలకు బడ్జెట్లో కాంగ్రెస్ ప్రభుత్వము మొండి చేయి చూపించిందన్నారు. పింఛన్లు 2000 రూపాయల నుంచి 4000 రూపాయల వరకు పెంచుతామని ఎన్నికల్లో హామీ ఇచ్చి ఇప్పటివరకు నెరవేర్చలేదు.



# దోమడుగులో భక్తిశ్రద్ధల మధ్య నల్ల పోచమ్మ తల్లి జాతర



- ఘనంగా పూజలు
- వార్డు కౌన్సిలర్ నర్సంపల్లి రాజిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహణ
- ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్

**గుమ్మడిదల, మార్చి 22 (సిరి న్యూస్):** గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని దోమడుగు 18వ వార్డులో గ్రామదేవతగా పేరుగాంచిన నల్ల పోచమ్మ తల్లి జాతర సందర్భంగా ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ నర్సంపల్లి రాజిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో కాలనీవాసులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు, బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్ల పోచమ్మ తల్లి జాతరలు మన గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని తెలిపారు. ఇలాంటి జాతరలు ప్రజల్లో ఐక్యతను పెంపొందించి, పరస్పర సౌహార్దాన్ని బలోపేతం చేస్తాయని అన్నారు. అమ్మవారి కటాక్షంతో ప్రతి కుటుంబం సుఖ శాంతులతో, ఐశ్వర్యాలతో ఉండాలని కోరుకున్నారు. కౌన్సిలర్ నర్సంపల్లి రాజిరెడ్డి మాట్లాడుతూ, నల్ల పోచమ్మ తల్లి జాతర దోమడుగు ప్రాంతానికి ప్రత్యేకమైన ఆధ్యాత్మిక సంప్రదాయమని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ జాతరను నిర్వహించడం ఆనందదాయకమని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రాంతంలో శాంతి, అభివృద్ధి నెలకొనాలని ఆకాంక్షించారు. ప్రజల సహకారంతో ఇలాంటి పండుగలను మరింత వైభవంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని చెప్పారు. భక్తుల సందడి, డప్పుల మోగింపు, జాతర వాతావరణం దోమడుగు ప్రాంతానికి ప్రత్యేక శోభను తీసుకొచ్చింది. ఈ కార్యక్రమంలో నాయకులు హుస్సేన్, మద్ది శేఖర్ రెడ్డి, పార్టీ నాయకులు, సీకేజీ యువసేన సభ్యులు, యువకులు, మహిళలు, కాలనీవాసులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# భూములను బ్లాక్ లిస్టు నుండి తొలగించాలి



**పాపన్నపేట మార్చ్ 22 (సిరి న్యూస్):** మండల పరిధిలోని నాగసానిపల్లి శివారులోని ఘనపురం ఆనకట్ట బ్యాక్ వాటర్ పరిధిలోని రైతుల భూములను బ్లాక్ లిస్టు నుండి తొలగించాలని సి.పి. ఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏ.మల్లేశం, కే.మల్లేశం లు డిమాండ్ చేసారు. 2015 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం ఘనపురం ఆనకట్ట ఎత్తు పెంపుకు నిధులు విడుదల చేసి భూ సేకరణ ప్రక్రియ ప్రారంభించింది. పాపన్నపేట మండల పరిధిలోని నాగసానిపల్లి, కొండపాక, శేరిపల్లి శివారుల్లో భూసేకరణ చేసింది నాటి ప్రభుత్వం. కొండపాక, శేరిపల్లి గ్రామాల రైతులకు పరిహారం చెల్లించారు. కానీ నాగ్సానిపల్లి రైతులకు పరిహారం చెల్లించలేదు. భూములను బ్లాక్ లిస్టు లో పెట్టినారు ఫలితంగా రైతులకు బ్యాంక్ లోన్ రావడం లేదు. అత్యవసర పరిస్థితులో అమ్ముకునే అవకాశం లేకుండా పోయిందని సి.పి. ఎం నాయకులు తీవ్రంగా విమర్శించారు. ఆదివారం నాడు సి.పి. ఎం ప్రతినిధి బృందం గ్రామాన్ని సందర్శించి రైతుల సమస్యలు తెలుసుకున్నారు. రైతుల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయని కొనియాడారు. నాటి ప్రభుత్వం పూర్తి నిధులు విడుదల చేయకపోవడంచే కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఆనకట్ట కింద బెడ్ వేశారు, అరకొర నిధులతో ఆనకట్ట ఎత్తు పెంచలేదు.రైతులకు పరిహారం చెల్లించుకోవడం, బ్లాక్ లిస్టులో పెట్టడం వల్ల అప్పులు చేసిన రైతులు ఇప్పటికే ఆ బెంగ తో ముగ్గురు రైతులు చనిపోయారని అన్నారు. తక్షణమే రైతుల భూములను బ్లాక్ లిస్టు నుండి తొలగించాలని సి.పి.ఎం నాయకులు డిమాండ్ చేసారు. అన్ని రకాల ప్రజా సమస్యల పరిష్కారం కోసం మార్చి 24 న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో రైతులు పాల్గొనాలని పిలుపు ఇచ్చారు.

# అనంతారంలో భక్తిశ్రద్ధల నడుమ నల్ల పోచమ్మ తల్లి బోనాలు

**గుమ్మడిదల, మార్చి 22 (సిరి న్యూస్):** గుమ్మడిదల మండల పరిధిలోని అనంతారం గ్రామంలో శ్రీ నల్ల పోచమ్మ తల్లి బోనాలు, జాతర మహోత్సవం భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామం మొత్తం పండుగ వాతావరణంలో మునిగిపోయి, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నల్ల పోచమ్మ తల్లి జాతరలు తెలంగాణ సాంప్రదాయాల ప్రతీకలని తెలిపారు. గ్రామ దేవత పట్ల భక్తి, విశ్వాసం ప్రజలను ఒకే తాటిపైకి తీసుకువస్తుందని అన్నారు. అమ్మవారి కటాక్షంతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, అనంతారం గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. జాతర సందర్భంగా మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలు తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించగా యువకులు డప్పుల మోగింపులతో ఉత్సాహాన్ని నింపారు. భక్తుల రద్దీతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మున్సిపల్ వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య, సర్పంచ్ కొమ్ము శీను, మాజీ సర్పంచ్ దీపా నరేందర్ రెడ్డి, దేవాలయ కమిటీ అధ్యక్షుడు భాస్కర్, ఉప



సర్పంచ్ యాదిరెడ్డి, నాయకులు సాయి రెడ్డి, భాస్కర్ గౌడ్, జింక రమేష్, గోపాల్, దేవేందర్ రెడ్డి, రమేష్, సత్యనారాయణ, యువ నాయకులు పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, మల్లేష్, సాయి గౌడ్, ఈశ్వరయ్య , గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనలో ఘనంగా

# రైతు ఉత్సవాలు



**గుమ్మడిదల, మార్చి 22 (సిరి న్యూస్):** రాష్ట్రంలో ప్రజాపాలనకు ప్రాధాన్యత నిస్తూ రైతుల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వం మరో ముఖ్యమైన అడుగు వేసింది. ముఖ్యమంత్రి రైతుల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా అన్నదాతలకు రైతు భరోసా నిధులను విడుదల చేయడంతో పాటు నర్మెట్టలో నిర్మితమైన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యక్ష ప్రసారంగా (లైవ్ స్ట్రీమింగ్) నిర్వహించగా, గుమ్మడిదల, కానుకుంట రైతు వేదికలలో ఆదివారం పెద్ద సంఖ్యలో రైతులు హాజరై ఆసక్తిగా వీక్షించారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను తెలుసుకుంటూ, తమకు అందుతున్న సహాయంపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివ ప్రసాద్ మాట్లాడుతూ రైతుల ఆర్థిక స్థితి మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యమని, రైతు భరోసా నిధులు వారికి ఆర్థిక భరోసాను కల్పిస్తాయని తెలిపారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం ద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరువు ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస రెడ్డి, గుమ్మడిదల మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, రాంరెడ్డి బావి గ్రామ సర్పంచ్ శ్రీ మహిపాల్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు జి. నిఖిత, ఆర్. అస్మితలు పాల్గొన్నారు.

## వరుస రోడ్డు ప్రమాదాలు

# ఏడు రోజులలో ఏడుగురు మృతి

- సెవెన్ సిక్స్ ఫైవ్ డి అర్హదారిపై వెళ్లాలంటే భయం భయం
- రోడ్డు ప్రమాదాలు నివారణకు అవగాహన సదస్సు నిర్వహించకపోవడం



**కొల్చారం మార్చు 22 (సిరి న్యూస్)**మండల కేంద్రమైన కొల్చారం గండి మైసమ్మ నుండి చారం మండలం రాంపూర్ వరకు 765 డి జాతీయ రహదారి ఉండడంతో ఈటీవీలో జరిగిన ఏడు రోజులలో ఏడుగురు మృత్యువాత పడ్డారు రహదారి విస్తరించడంతో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి ఈనెల తొమ్మిదో తారీఖున రాంపూర్ అన్నపూర్ణ రైస్ మిల్ సమీపంలో ప్రమాదంలో నీరుని పోచయ్య అతని కుమారుడు చుక్కయ్య ఇద్దరివి రెండు కాళ్లు విరిగిపోయాయి మరో ప్రమాదంలో 14 వ తారీకు ఇదే నెల మార్చ్ గొకాని సాయ గౌడ్ 35 హవీల్ ఘనపూర్ మండల్ బూరుగుపల్లి గ్రామానికి చెందిన అమృత్ గౌడ్ 50 రిషి వర్ధన్ గౌడ్ 12 వారు వెళ్తున్న బైక్ ప్రమాదవశాత్తు ఎదురుగా వస్తున్న బస్సును డి రోడంతో వెటనా స్థలంలోని ముగ్గురు మృతి చెందారు శుక్రవారం రాత్రి జరిగిన ఆటో కార్ ఢీకొన్న దుర్ఘటనలో పోతం శెట్టిపల్లి చౌరస్తా కు చెందిన సయ్యద్ ఇసుఫ్ 70 పోతంశెట్టిపల్లికి చెందిన బట్టు కిష్టయ్య 52 వెంకటన్న స్థలంలోని మృతి చెందారు ఇదే నెల వ 20వ తారీకుజరిగిన చిన్న గణపురం గ్రామానికి చెందిన నాగం నగేష్ 39 కౌడిపల్లి వైపు వెళ్తుండగా వేదిక నుంచి వస్తున్న కారు జాగ్రత్తగా డి కొట్టడంతో ఘటన స్థలంలోని మృతి చెందారు ఇదే నెలలో పోచం శెట్టిపల్లి గ్రామానికి చెందిన అంజన్ కుమార్ ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందారు 765 డి రహదారిపై వెళ్లాలంటే భయం భయంగా వెళ్తూ రాకపోకలు వాహనదారులు కొనసాగుతూ వస్తున్నారు ఈ రెండు మూడు నెలల నుండి తరచూ వాహన ప్రమాణాలు జరగడం స్థానిక పోలీసులు వాహనాల కుమరంగా వాహనాల తనిఖీలు ప్రమాదలపై అవగాహన నిర్వహించకపోవడంపై స్థానిక ప్రజలు విస్మయ వ్యక్తం చేస్తున్నారు........

# ముగిసిన బిజెపి శిక్షణ తరగతులు



**రామాయంపేట, మార్చి 22 (సిరి న్యూస్)** రామాయంపేట పట్టణంలో రెండు రోజుల దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణా తరగతులు ముగిసాయి. అందులో భాగంగా ముఖ్య అతిథిగా మూడు జిల్లాల ఇన్చార్జి రంజిత్ మోహన్ హాజరై కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. కార్యకర్తలను బూతు స్థాయి నుంచి సంసిద్ధత చేయడం ప్రజల్లో ఉంటూ ప్రజల పక్షాన పోరాటాలు చేయాలని సూచించడం జరిగింది. భారత ప్రభుత్వం ప్రధానమంత్రి మోడీ ప్రవేశపెట్టిన అనేక పథ కాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా సూచించడం జరిగింది .తర్వాత ప్రధానమంత్రి కిసాన్ సన్మానం నిధి యోజన పథకం పసల్ బీమా పథకం కృషి యోజన పథకం హెల్త్ కార్డుల పంపిణీ రైతు కిసాన్ క్రెడిట్ కార్డ్ జల్జీవన్ మిషన్ ప్రధానమంత్రి మాతృ వందన పథకం ఇటువంటి అన్ని పథ కాలను కూడా ప్రజల్లోనికి తీసుకువెళ్లాలని తద్వారా ప్రజలను భారతీయ జనతా పార్టీ వైపు ఆకర్షించి రేపు రాబోయే రోజుల్లో పార్టీని బలోపేతం చేయాలని ఆయన పిలుపుని చ్చారు మోడీ 10 సంవత్సరాల కాలంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చి భారతదే శంలో వికసిత భారత్ వైపు తీసుకెళుతు న్నారు... ఆనందించదగిన విషయమని ఆయన కొనియాడారు నోట్ల రద్దు జీఎస్టి వంటి కష్టతరమైన విషయాలను కూడా దాటుకుంటూ ముందుకు నడిపిస్తున్న మోడీని సమర్థించడానికి కోసం పార్టీని మనంత బలోపేతం చేయాలని ఆయన కోరారు .యువతను భారతీయ జనతా పార్టీ వైపు తీసుకురావడానికి యువత కూడా అనేక పథకాలను ప్రవేశపెట్టిన ఘనత మోడీదని తెలిపారు. ప్రభుత్వాలు ప్రధానమంత్రి కౌశల్ యోజన పథకం వన్ స్టార్ట్ ఆఫ్ పథకం బేటి బచావో బేటి పడావో పథకం జాతీయాల మహిళా నిధి పథకం టాటా ఇండియా పథకం ఈ విధంగా అనేక పథకాలను తీసు కొచ్చిన ఘనత మోడీది అని కొని ఆడారు ఈ పది సంవత్సరాల్లో దేశం అభివృద్ధి కోసం రైల్వే వ్యవస్థను పూర్తిగా ఘనత ప్రధానమంత్రి మోడీది అనేక పథకాలను ప్రజలకు తీసుకెళ్లి భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయాలని ఈ సందర్భంగా రాగి రాములు కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు నవీన్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు శీలం అవినాష్ రెడ్డి, రామాయంపేట ఎనిమి దవ వార్డ్ కౌన్సిలర్ జంగంపల్లి శంకర్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు సత్యనారాయణ, దోమకొండ రాములు, పోలీస్ దేవేందర్, వెలుముల సిద్ధరాములు, తదితరులు పాల్గొన్నారు

# వడ దెబ్బతో మహిళా మృతి



**వెల్దుర్తి,మార్చ్ 22,(సిరి న్యూస్):** వెల్దుర్తి మండలం అరెగూడెం గ్రామంలో వడదెబ్బతో మహిళా మృతి. గ్రామంలో ఉపాధి హామీ పని నిమిత్తం ఏర్పుల నాగలక్ష్మి భర్త,రాజయ్య రోజు లాగే అడివిలో పనికి వెళ్లడం జరిగింది. పని నుండి వచ్చి ఆమె ఇంటిలో కి రాగానే పడిపోవడం జరిగింది. అక్కడి నుంచి వెల్దుర్తి ఏరియా హాస్పిటల్ కి తీసుకెళ్లడంతో వాళ్లు ఈమెను హైదరా బాద్ తీసుకెళ్లండి అని చెప్పడంతో హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రికి తీసుకెళ్లడం జరిగింది.అక్కడ చికిత్స పొందుతూ సుమారు రాత్రి 1:30 ప్రాంతంలో చనిపోవడం జరిగింది ఈమె వయసు,45 సంవత్సరాలు ఈమెకు ఒక కుమారుడు వయస్సు,28 కూతురు మానస వయసు, 09, ఉన్నారు వీళ్ళు నిరుపేద కుటుంబానికి చెందినవారు కాబట్టి ప్రభుత్వం నుంచి తక్షణ సహాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# శ్రీ భర్మస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

- **మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బండారి గంగాధర్!!**



**శివంపేట మార్చ్ 22 ( సిరి న్యూస్ )** శివంపేట మండల కేంద్రంలోని పిల్లుట్ల గ్రామంలో వెలిసిన శ్రీ భర్మస్వామి దేవాలయమును మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బండారి గంగాధర్ దర్శనం చేసుకున్నారు. వీరిని స్థానికులు శుభా కాంక్షలు తెలుపుతూ శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఉండి లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లుట్ల సర్పంచ్ బుర్ర మురళి గౌడ్ పిల్లుట్ల మాజీ సర్పంచ్ పెద్దపులి రవి ,వార్డు సభ్యులు గురాల కుమార్ ,గొల్ల బిక్షపతి, పిల్లి మధు, తలారి హనుమంతు,జాతీయ మానవ హక్కుల కమిటీ శివ్వంపేట మండల అధ్యక్షులు సంద్ర సుదర్శనం ,గ్రామ నాయకులు కర్ణాకర్ రెడ్డి , సుదర్శన్ , రవీందర్, శివ శంకర్ , గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా



**రామాయంపేట, మార్చి 22 (సిరి న్యూస్)** జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిర్విరామంగా, తనవంతుగా కృషి చేస్తానని డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు, రామాయంపేట మున్సిపల్ మాజీ కౌన్సిలర్ దేమే యాదగిరి స్పష్టం చేశారు.. జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపా ధ్యక్షుడిగా నియామకం అయిన స్థానిక లైన్స్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు.. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడుగా పదవి ఇచ్చినందుకు ఆయన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ ఎన్నో ప్రజా పథకాలు ప్రవేశపెట్టి బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనపల్లి హనుమంతరావు సహకారాలతో రామాయంపేట మరింత అభివృద్ధి చెందు తుంది అన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావ్, మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు, డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, రామాయంపేట మండల ఇన్చా ర్జి చిట్కుల మహిపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సరాపు యాదగిరి, మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తాలకు యాదగిరి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్య క్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పోచమ్మ ల నవనీత గణేష్, నిజాంపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బండారి మహేందర్ , రామాయంపేట పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, పట్టణాధ్యక్షుడు చింతల స్వామి పాల్గొన్నారు. కాగా రామాయంపేట లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ 320 డీ ఆధ్వర్యంలో.. కార్యక్రమం జరిగింది. జిల్లా చైర్మన్ రాజశే ఖర్ రెడ్డి, నిజాంపేట మండలం సర్పంచుల ఫోరం అధ్యక్షుడు భాను ప్రసాద్ రెడ్డి, నిజాంపేట లైన్స్ క్లబ్ కార్యదర్శి తిరుపతి, కోశాధికారి స్వామి, అడ్వకేట్ భూపతి, నిజాంపేట వైశ్య సంఘం కార్య దర్శి వెంకటేశం గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపూర్‌లో నీటి సమస్యకు పరిష్కారం



**రామయంపేట, మార్చి 22 (సిరి న్యూస్)** రామాయంపేట మండలం వెంకటాపూర్ గ్రామంలోని 2వ వార్డులో వేసవి కాలంలో తాగునీటి ఎద్దడి నివార ణకు చర్యలు చేపట్టారు. ప్రముఖ సంఘ సేవకుడు వెంకుగారి రాజిరెడ్డి ఆధ్వర్యంలో కొత్త బోర్ తవ్వించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ ఉమా సంజీవరెడ్డి పర్యవేక్షణలో జరిగింది. వేసవిలో ప్రతి సంవత్సరం తాగునీటి కొరతతో ఇబ్బందులు ఎదుర్కొం టున్న ప్రజలకు ఈ బోర్ ద్వారా ఉపశమనం లభించనుంది. గతంలో కూడా యాదవ సంఘం వద్ద నూతన బోర్ ఏర్పాటు చేసి నీటి సమస్య పరిష్కారానికి రాజిరెడ్డి కృషి చేసిన విషయం గ్రామస్తులు గుర్తు చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు రాజిరెడ్డి అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత కొన సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో గ్రామ ఉపసర్పంచ్ అనురాధ నరేష్, వార్డు మెంబర్లు పర్ర స్వామి , తాడే హరీష్, చిరంజీవి, నాగరాణి రాజు గౌడ్ తది తరులు పాల్గొన్నారు



# నాగులమ్మ గుడి కి పునః వైభవం



**పటాన్ చెరు, మార్చి 22, (సిరి న్యూస్)**పటన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న నాగులమ్మ మందిరం పునః వైభవానికి నోచుకుంది. స్థానికి హిందూ వాహిని ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక పరిశుభ్రత కార్య క్రమాలు చేపట్టారు. ఆ పరిశుభ్రత తో నిండి పోయి ధూప దీప నైవేద్యాలు లేక బోసి పోయిన గుడి కి తిరిగి పునః ప్రారంభం చేశారు. అనంతరం అభిషేకం కూడా జరిపిం చారు. నాగులమ్మ మందిరంలో గత కొన్ని రోజులుగా పూజలు లేక తాళం వేసిన గుడి కి పునః వైభవం కల్పించారు. అక్కడ చెత్త చెదారం అన్ని ఉంటే అవన్నీ తీసేసి ఈ రోజు పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు.



అనంతరం పంతులు ఆధ్వర్యంలో అభిషేకం నిర్వహించి మంగళ హారతి ఇచ్చారు. పటాన్ చెరు పట్టణ వాసులందరూ కూడా మళ్లీ తిరిగి నాగులమ్మ మందిరానికి రావలసిందిగా హిందూ వాహిని సభ్యులు విజ్ఞప్తి చేశారు.

# సోమనాథ జ్యోతిర్లింగ దర్శనం – రుద్రాభిషేకం



- బీహెచ్ఈఎల్ టౌన్షిప్‌లో ఆధ్యాత్మిక వాతావరణం
- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆదర్శ్ రెడ్డి

**రామచంద్రపురం , మార్చి 22, (సిరి న్యూస్ ):** పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని బీహెచ్ఈఎల్ టౌన్షిప్‌లో గల శ్రీ వెంకటేశ్వర ఆలయ సముదాయం (SVTC) మరియు ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 1000 సంవత్సరాల ప్రాచీన సోమనాథ జ్యోతిర్లింగ దర్శనం మరియు రుద్రాభిషేక కార్యక్రమం భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం పెంపొందించేందుకు ఎంతో దోహదపడతాయని అన్నారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని సోమనాథ జ్యోతిర్లింగ దర్శనం చేసుకుని దేవుని ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో భారతి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, రామకృష్ణ, రఘునాథ్ రెడ్డి, భాస్కర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికను ఆవిష్కరణ



**పటాన్ చెరు, మార్చి 22, (సిరి న్యూస్):** ఏ నెల 25 వ తేదీ నుంచి నిర్వహించే శ్రీ కోదండ రామాలయ బ్రహ్మోత్సవాల సందర్భంగా రూపొందించిన ప్రత్యేక గోడ పత్రిక ను స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ నెల 25 వ తేదీ బుధవారం నుండి మార్చి 29 వ తేదీ ఆదివారం వరకు జరగబోయే పటాన్ చెరు డివిజన్ పరిధిలోని శ్రీ కోదండ సీతారామచంద్ర స్వామి వారి ఆలయ బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను ఆదివారం ఉదయం పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తో పటాన్ చెరు తాజా మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తో పాటు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతి ఏటా శ్రీరామ నవమి సందర్భంగా ఘనంగా నిర్వహించే శ్రీ కోదండ సీతారామచంద్ర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో స్థానిక ప్రజలందరూ తప్పక పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సపాన దేవ్, మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, మాదిరి పృధ్వీరాజ్ జె ఏ సీ అశోక్, కొమర గూడెం వెంకటేష్, రాము గుప్తా, కుంచళ్ళ రమేష్ గోలి, మల్లేష్, సూర్య ప్రకాష్ బిట్టు, ఆలయ కమిటీ సభ్యులు,చారి పంతులు,ఆలయ పూజారులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# కుల్చారం గ్రామంలో వైభవంగా శ్రీ కాళికాదేవి రథోత్సవం మరియు ఉత్సవ విగ్రహ ప్రతిష్టాపన



**కొల్చారం మార్చి 21 (సిరి న్యూస్)**

మండల కేంద్రమైన కొల్చారంలో ఆదివారం నాడు శ్రీ కాళికాదేవి అమ్మవారి ఆలయంలో ప్రతీ ఏటా జరిగే ఉగాది ఉత్సవాల్లో భాగంగా రథోత్సవం మరియు ఉత్సవ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఆదివారం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. ఉదయం 7:00 గంటల నుండి ప్రారంభమైన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమ విశేషాలు: ఉత్సవ విగ్రహ ప్రతిష్టాపన వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య శాస్త్రోక్తంగా అమ్మవారి ఉత్సవ విగ్రహ ప్రతిష్టాపన యజ్ఞ హోమాధులు జరిగాయి. సర్వాంగ సుందరంగా అలంకరించిన రథంపై అమ్మవారు కొలువుదీరి గ్రామంలో ప్రధాన వీధుల గుండా రథం తిరగడం జరిగింది. భక్తుల 'జై కాళికా దేవి ' స్మరణలతో కుల్చారం వీధులు మారుమోగాయి.

ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విచ్చేసిన భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు మరియు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. అమ్మవారి కృపాకటాక్షాలతో గ్రామం సుభిక్షంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గ్రామ పెద్దలకు, యువతకు మరియు భక్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.. ఆలయ కమిటీ సభ్యులు విశ్వబ్రాహ్మణ కమిటీ గ్రామ అధ్యక్షుడు దుర్గపతి చారి (కేడి), దశరథం చారి అశోక్ చారి, క్రిష్ణమూర్తి చారి, కరుణాకర్ చారి,పాండు రంగ చారి, వడ్ల ప్రభాకర్ చారి వడ్ల క్రిష్ణమూర్తి చారి, వడ్ల శ్రీనివాస్ నర్సింలు చారి మురళి చారి,వడ్ల బ్రహ్మం, వీరస్వామి చారి,ఎల్లయ్య చారి,శివకుమార్ చారి, కావేశ్వర్ ,హరీశ్, ఈశ్వర్,సాయికిరణ్, సంతోష్,నవీన్,భూమేష్ ,రఘు, గ్రామపెద్దలు యువకులు గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు



# గుండ్లపల్లి గ్రామంలో సీసీ రోడ్లకు శంకుస్థాపన!!!

- నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు



**శివ్వంపేట, మార్చి 22 (సిరి న్యూస్ )**

శివ్వంపేట మండలం గుండ్లపల్లి గ్రామంలో గ్రామ అభివృద్ధికి మరో ముందడుగు పడింది. గ్రామంలో సీసీ (కాంక్రీట్) రోడ్ల నిర్మాణానికి నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి ప్రభుత్వం ముఖ్య లక్ష్యమని తెలిపారు. గుండ్లపల్లి గ్రామ ప్రజలు చాలా కాలంగా ఎదురుచూస్తున్న సీసీ రోడ్ల నిర్మాణం ద్వారా రాకపోకలు సులభమవుతాయని, వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యలు తగ్గుతాయని పేర్కొన్నారు.ఈ రోడ్ల నిర్మాణంతో గ్రామంలో పరిశుభ్రత పెరగడంతో పాటు, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఆయన అన్నారు. అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల సహకారం అవసరమని, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మమత నర్సింలు,శివ్వంపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాధవరెడ్డి,పులిమామిడి నవీన్ గుప్తా,లక్ష్మీకాంతం,దంతాలపల్లి సర్పంచ్ మమత ఆంజనేయులు,గోమారం సర్పంచ్ హైమావతి ఆంజనేయులు, దొంతి శ్రీనివాస్,వార్డు సభ్యులు, వినోద్, సత్యనారాయణ,దత్తు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువకులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ ప్రజలు ఈ అభివృద్ధి పనులు ప్రారంభమైనందుకు ఆనందం వ్యక్తం చేశారు.






# నిర్లక్ష్యానికి నిదర్శనం

**హత్నూర, మార్చి 22,(సిరి న్యూస్)** ప్రైవేట్ పరిశ్రమకు చెందిన భారీ వాహనం రోడ్డుపై ప్రయాణిస్తుండగా అకస్మాత్తుగా స్టీరింగ్‌తో పనిచేసే ముందటి టైరు రాడ్ దెబ్బతిని, వాహనం రోడ్డు మధ్య రోడ్డులోనే నిలిచిపోయింది. రోడ్డు కిందకు దూసుకెళ్లింది దీంతో కొంతసేపు రాకపోకలు అంతరాయం కలిగించాయి. వాహనం నడుస్తున్న సమయంలోనే టైరు భాగం విడిపోవడంతో డ్రైవర్ వాహనాన్ని అదుపులోకి తెచ్చి పక్కకు నిలిపాడు. అదృష్టవశాత్తూ పెద్ద ప్రమాదం తప్పింది. అయితే ఈ ఘటన పెను ప్రమాదం ఆదివారం సంగారెడ్డి నుండి నర్సాపూర్ వెళ్లే ప్రధాన రహదారి హత్నూర మండలం మంగాపూర్ శివారులో ఉన్న శ్రీ ఫ్యామిలీ డాబా సమీపంలో హైదరాబాద్ జీడి మెట్ల విస్ట్రో పరిశ్రమ నుండి బోర్పట్ల ఆపిటోరి యూనిట్ 1 కు తరలిస్తున్న టి ఎస్ 12 యు డి 2247 అనే నెంబరు గల వాహనం లిక్కర్ అమోనియా అనే రసాయనం (కెమికల్) తరలిస్తున్నపుడు టైర్ రాడ్ అనే పరికరం స్టీరింగ్ తో పనిచేసే పరికరం వాహనం నడుస్తుండగానే ఒక్కసారి గ తెగిపోయి చెడిపోయి నడి రోడ్డుపై అక్కడి అక్కడే అకస్మాత్తుగా రోడ్డు కిందకు చెట్ల మధ్యలో దూసుకెళ్లిది .ముందు వెనుక వాహనాలు రాకపోయే సరికి ఎవ్వరికి ఏమి కాకుండా ప్రమాదం తప్పింది . పరిశ్రమ యజమానుల ఇలా నిర్లక్ష్యాన్ని బహిర్గతం చేసింది. స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, సరైన పరికరాలు పరికరాలు, పాడైపోయిన వాహనాలను పరిశ్రమ యజమానులు ప్రమాద కరమైన సరుకు ను తరలిస్తూ రోడ్లపై నడపడం వల్ల ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతోందని ప్రయాణించే ప్రయాణికులు అన్నారు. వాహనాల నిర్వహణలో కనీస జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల ఇలాంటి ఘటనలు పునరావృతమవుతున్నాయని పేర్కొన్నారు.సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, ఫిట్‌నెస్ లేని పరిశ్రమ వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. రోడ్డు భద్రతను పక్కన పెట్టి లాభాల కోసం వాహనాలను నడపడం ఆపాలని, లేదంటే భవిష్యత్తులో పెద్ద ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.గతంలో పరిశ్రమలో జరిగాయి,ఇప్పుడు పరిశ్రమ వాహనాల నుండి రోడ్డు పై జరిగే అవకాశం ఉంది. ఈ ఘటనతో రోడ్లపై నడిచే ప్రతి వాహనం సాంకేతికంగా సక్రమంగా ఉందో లేదో తనిఖీ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టమైంది.యూపీ రాష్టానికి చెందిన డ్రైవర్ మంజేయ్ తోలుతున్నాడు.

# సిఐటియు ద్వారానే కార్మికులకు న్యాయం




- మల్లికార్జున్
- తోషిబా యూనియన్‌కు 25 ఏళ్ల పూర్తి
- చారిత్రక ఒప్పందాలతో కార్మికులకు లాభాలు
- బాలాజీ గార్డెన్స్‌లో ఘనంగా సమావేశం

**రామచంద్రపురం, మార్చి 22 (సిరి న్యూస్):** కార్మికుల హక్కుల సాధనలో సిఐటియు కీలక పాత్ర పోషిస్తోందని, ఎక్కడ సిఐటియు ఉంటే అక్కడే కార్మికులకు న్యాయం జరుగుతుందని యూనియన్ అధ్యక్షులు, సిఐటియు రాష్ట ఉపాధ్యక్షులు జే మల్లికార్జున్ తెలిపారు. రామచంద్రపురం పరిధిలోని బాలాజీ గార్డెన్స్‌లో తోషిబా సంస్థలో సిఐటియు యూనియన్ ఏర్పడి 25 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా కార్మికుల సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్లికార్జున్ మాట్లాడుతూ, యూనియన్ స్థాపన ప్రారంభ దశలో కార్మికులకు సరైన హక్కులు, సౌకర్యాలు లేవని గుర్తుచేశారు. సిఐటియు నాయకత్వంలో కుదిరిన చారిత్రక ఒప్పందాల ద్వారా కార్మికులు మంచి బోనస్‌లు, డీఏ, శాశ్వత ఉద్యోగాలు వంటి అనేక హక్కులు సాధించుకున్నారని తెలిపారు. ఒకే యూనియన్ దీర్ఘకాలంగా కొనసాగడం వల్ల కార్మికులకు స్థిరత్వం, భద్రత, అనేక ప్రయోజనాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు. సిఐటియు ఉన్న చోట పరిశ్రమల్లో ప్రశాంత వాతావరణం నెలకొంటుందని, నాయకత్వం ఎప్పుడూ మాయమాటలు చెప్పదని, కార్మికుల కోసం త్యాగం చేసే చరిత్ర సిఐటియుదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి రాజయ్య, పాండురంగారెడ్డి, యూనియన్ నాయకులు అనంతరావు, శ్రీధర్, బంగారాజు, పుల్లం రాజు, నరేందర్, వెంకటేశ్వర్లు, కృష్ణయ్య, ప్రకాష్, శ్రీనివాస్ రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



### విద్యా రంగం పట్ల పాలకుల

# మాటలన్నీ నీటి మూటలే

- తేల్చిన తెలంగాణ బడ్జెట్
- ప్రభుత్వ వైఖరి కి నిరసన గా 24న కలెక్టరేట్ ఎదుట ఆందోళన
- పెద్ద ఎత్తున టీచర్లు పాల్గొనాలని టిపిటిఎఫ్ పిలుపు

**మెదక్ ప్రతినిధి, మార్చి22(సిరి న్యూస్)** విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని పదే పదే చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి ఈ బడ్జెట్లో 8.2 శాతం మాత్రమే కేటాయించి ఈ రాష్ట్ర ప్రజలను మళ్లీ ఒకసారి నిరాశ పరిచిందని, ప్రభుత్వ నిరంకుశ వైఖరి ని నిరసిస్తూ ఈ నెల 24న కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపడుతున్నట్లు తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టిపిటిఎఫ్)మెదక్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కొంగోటి యాదగిరి, పి. వెంకట్రామి రెడ్డి లు పిలుపునిచ్చారు. ఆదివారం వారు స్థానిక విలేకర్లతో మాట్లాడారు. ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నట్లుగా విద్యారంగానికి 20 శాతం గానీ, తెలంగాణ విద్యా కమిషన్ సూచించినట్లు 18 శాతం గాని, కనీసం కాంగ్రెస్ పార్టీ తన మ్యానిఫెస్టో లో ప్రకటించినట్లుగా 15 శాతం కూడా బడ్జెట్ లో ప్రకటించక పోవడం వలన ప్రభుత్వ మాటలకు చేతలకు పొంతన లేదని అర్థమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలో ప్రైమరీ తరగతుల నిర్వహణ, విద్యార్థుల కిట్, బ్రేక్ ఫాస్ట్ పథకాలను ఈ విద్యా సంవత్సరం నుండి ప్రవేశపెట్టడం జరుగుతుందని ప్రభుత్వం ప్రకటించడం జరిగింది. ఇంత తక్కువ బడ్జెట్ల్ కారణంగా పథకాలు ప్రకటనలకే పరిమితం అయ్యే ప్రమాదం లేకపోలేదన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, తెలంగాణ పబ్లిక్ స్కూల్, స్కిల్ యూనివర్సిటీ లాంటివి మాట మాటకు పేర్కొనే ముఖ్యమంత్రి ఇంత తక్కువ బడ్జెట్ లో వాటిని ఏ విధంగా అమలు చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లో విద్యారంగ కేటాయింపులపై పున:పరిశీలన చేసి మానవ వనరుల అభివృద్ధికి కీలక పాత్ర పోషించే విద్యారంగానికి అధిక బడ్జెట్ కనీసం 15 శాతం ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు.బడ్జెట్ లో విద్యారంగానికి జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ ఈ నెల 24 న జిల్లా కలెక్టరెట్ ఎదుట చేపట్టే ఆందోళన కార్యక్రమం లో ఉపాధ్యాయులు పెద్దఎత్తున తరలిరావాలని వారు పిలునిచ్చారు.

# ఏడుపాయలకు భారీ ఎత్తున తరలి వచ్చిన భక్తులు



**పాపన్నపేట మార్చి 22 (సిరి న్యూస్):** ఆదివారం సెలవు దినం కావడంతో ప్రసిద్ధి చెందిన ఏడుపాయల వన దుర్గ భవాని ఆలయం భక్తులతో కిటకిటలాడింది. అమ్మవారికి ఉదయాన్నే పంచామృతం అభిషేకం నిర్వహించి వచ్చే భక్తులకు దర్శనం ఇచ్చే విధంగా అర్చకులు ఏర్పాటు చేశారు. అమ్మవారిని దర్శించుకోవడనికి వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఏడుపాయల పరిసర ప్రాంతాలలో భక్తులతో వన దుర్గ నామస్మరంతో భారమోగాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈవో వీరేశం తగిన సౌకర్యాలు కల్పించారూ పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

# భగత్ సింగ్ వర్ధంతి సభ పోస్టర్లు ఆవిష్కరణ

**పాపన్నపేట్ మార్చి 22 (సిరి న్యూస్):** స్వతంత్ర సమరయోధుడు కామ్రేడ్ షహీద్ భగత్ సింగ్ వర్ధంతి వారోత్సవాలలో భాగంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పీ.డీ.ఎస్.యు ఆధ్వర్యంలో ఆదివారం పాపన్నపేట మండలం నాగుసానిపల్లి గ్రామంలో సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీ.డీ.ఎస్.యు మెదక్ జిల్లా అధ్యక్షుడు సింధు ఉదయ్ మాట్లాడుతూ భగత్ సింగ్ , రాజ్ గురు , సుఖ దేవ్ భారత స్వతంత్ర సంగ్రామంలో నూనూగు మీసాల ప్రాయంలోనే బ్రిటీషు వలసవాద పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించారని అన్నారు. వారు అమరులైన ఎన్ని సంవత్సరాలు గడిచినా కూడా ఇప్పటికీ దేశంలోని యువత పై వారి ప్రభావం ఉందన్నారు. ఈనెల 23 వ తేదీ నుండి 30 వరకు షహీద్ దివాస్ సందర్భంగా వర్ధంతి వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు. ఈ కార్యక్రమాలలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీ.డీ.ఎస్.యు నాయకులు సిద్ధు,దిలీప్ కుమార్, రోహన్, స్టాలిన్, ప్రకాష్ , చకని తదితరులు పాల్గొన్నారు.